RNI:TS-28-0030298

# తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 199 | మంగళవారం, జూలై 28, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

## హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు

# మద్దతుగా రేవంత్ సర్కార్..!

**హైదరాబాద్, జులై 27:** హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగ నాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణ యించినట్లు సమా చారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలు



స్తోంది.లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా

కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటి షన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పు తుం దని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని అభిప్రాయపడింది.

# ప్రతిష్టంభనకు తెర

## రేపే కీలక బిల్లుపై చర్చకు అధికార, విపక్షాలు..!



**న్యూఢిల్లీ, జులై 27:** నీట్ సహా పలు జాతీయ స్థాయి పరీక్షల్లో అక్రమాల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామాతో పాటు కేంద్రం పలు చర్యలు చేపట్టింది. ఇందులో ప్రభుత్వ పరీక్షల నిం ర్వహణ బిల్లులో కీలక సవరణలు చేసింది. అయితే ఈ బిల్లుపై చర్చకు ఇవాళ పార్లమెంట్ లో అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపో వడంతో సభా కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అధికార, విపక్షాలు ఏకాభిప్రాయానికి రావాలని స్పీకర్ కోరినా అంగీకరించకపోవడంతో లోక్ సభ ప్రతిష్టంభన కొనసాగింది. ఈ నేపథ్యంలో తెరవెనుక అధికార, విపక్షాలు ఇవాళ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.స్పీకర్ ఓం బిర్లా సూచన మేరకు ఈ కీలకమైన బిల్లులో విపక్షాలు సూచిస్తున్న సవరణలకు అధికార ఎన్డీయే అంగీకారం తెలిపినట్లు సమాచారం. దీంతో రేపు మంగళవారం లోక్ సభలో ఈ బిల్లుపై చర్చ జరగబోతోంది. ఇందులో ఇండియా కూటమి తరపున విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలు, అలాగే అధికార ఎన్డీయే నుంచి మంత్రులు మాట్లాడబోతున్నారు. అనంతరం ప్రధాని మోడీ సమాధానం ఇవ్వబోతున్నారు.ఈ బిల్లుపై జరిగే చర్చలో నేతలు తెలిపారు.

# తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు..

## ఆ పోస్టులో కొనసాగనున్న కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జులై 27:** తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను విజయవంతంగా నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించనుం డగా.. రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవిని నియమి ంచారు. తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ, బతుకమ్మ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషిం చిన తమ సంస్థ.. కొత్త నాయకత్వంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించనుందని కవిత వెల్లడిం చారు.తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు నియమితులయ్యారు. గత రెండు దశాబ్దాలుగా సంస్థను ముందుండి నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా మాత్రమే కొనసాగనున్నారు. ఈ నేపథ్య ంలో సంస్థ కొత్త అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవికి బాధ్యతలను అప్పగిస్తూ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే



అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన కవిత.. సంస్థ ప్రయాణంలో ఇది ఒక సరికొత్త అధ్యాయమని పేర్కొంది. భవిష్యత్తులో తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామనే దృఢ విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన ధ్యేయమని కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న తరుణంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే సత్సంకల్పంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమా నికి బలమైన సాంస్కృతిక రూపాన్ని అందించడంలో జాగృతి అగ్రగామిగా నిలిచిందని, మన ప్రాంత ప్రత్యేకతలను దేశవ్యా ప్తంగా చాటిచెప్పేందుకు నిరంతరం శ్రమించిందని వెల్లడి ంచారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని, కొత్త నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతమవుతుందనే పూర్తి ఆశా భావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

## కేసీఆర్.. సింగరేణికి తీరని

# ద్రోహం చేశారు

### : కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, జులై 27:** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించండి..

### తెలంగాణ సీఎస్‌కు హైకోర్టు సంచలన ఆదేశాలు





**హైదరాబాద్, జులై 27:** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని సీఎస్‌ను ఆదేశించింది. లోతుకుంట భూముల కేసు విచారణ సంద ర్భంగా ఆయనపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని పేర్కొన్న ధర్మా సనం.. ఆ పదవిలో కొనసాగకూడదని తేల్చి చెప్పింది. హైకోర్టుకు రంగనాథ్ బేషరతుగా క్షమాపణలు చెప్పినా.. ఒక ఉన్నతాధికారి కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది.హైదరాబాద్ నగర పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ ఆక్రమణలను అడ్డుకోవడం.. చెరువులు, కుంటలు, పార్కులను రక్షించడం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు కమిషనర్‌గా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌పై తెల ంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి ఏవీ రంగ నాథ్‌ను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# విజయ్ సర్కార్‌కు షాక్..

## కరూర్ బాధితులకు ఇచ్చిన ఉద్యోగాలు రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు

**తమిళనాడు:** తమిళనాడులోని విజయ్ సర్కార్‌కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. కరూర్ తొక్కిసలాట మృతుల కుటుం బాలకు టీవీకే విజయ్ సర్కార్ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్ని కోర్టు రద్దు చేసింది. ఈ ఉద్యోగాల నియామకం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు అభిప్రా యపడింది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ ఆధ్వర్యంలో విజయ్ బహిరంగ సభ నిర్వ హించారు. ఈ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని విజయ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారం చేపట్టిన తర్వాత సీఎం విజయ్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మద్రాస్



హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం విచారణ జరిపింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16లను ఉల్లంఘించడమే అని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ ఇలా బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తే, భవిష్యత్‌లో ఈ తరహా ఉద్యోగాల కేటాయింపునకు ఇది తలుపులు తెరిచినట్లు అవుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. చాలామంది బాధితులు ఇదే రకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి వస్తుందని హైకోర్ట్ బెంచ్ వ్యాఖ్యానించింది.ప్రభుత్వం ఇలాంటి ఆదేశాలు జారీ చేసేముందు రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచిం చింది. "ఉద్యోగాల్ని రాష్ట్ర ప్రభుత్వం అలా ఇచ్చేయకూడదని, అది కష్టపడి సాధించుకోవాలని, దాని విలువను, గౌరవాన్ని ప్రభుత్వం గుర్తించాలి. చాలామంది వ్యాఖ్యానించింది.

# ట్రంప్ కు ఇరాన్ ఝలక్

### యుద్ధం ఆపేశాక ఇదే తొలిసారి..!



**అమెరికా:** ఇరాన్ పై అమెరికా ప్రారంభించిన యుద్ధం తాజాగా ముగిసిపోయినట్లే కనిపించి తిరిగి ప్రారంభమైంది. అయితే మళ్లీ అకస్మా త్తుగా నిలి చిపోయింది. దీంతో ఈ రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొ ంది. అయితే ఉన్నట్లుండి యు ద్ధాన్ని ఆపేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇరాన్ తో చర్చలు జరుగుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కానీ ట్రంప్ వాదనను ఇరాన్ ఇవాళ తోసిపుచ్చింది. అంతే కాదు ఇలాంటి చర్చలు జరపడం తమ డీఎన్ఏలోనే లేదని తేల్చిచెపే సింది.అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్ వాదనను టెహ్రాన్ ఇవాళ ఖండించింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఎలాంటి చర్చలు జరగడం లేదని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆ దేశం అమెరికాతో ఎలాంటి చర్చలలో పాల్గొనడం లేదని, చర్చలను పునఃప్రారంభించాలని టెహ్రాన్ కోరిందన్న ట్రంప్ తేల్చేసింది.

## విద్యార్థుల మానసిక పరిస్థితి

# అంచనా వేసేందుకు నిపుణుల సేవలు.!

**అమరావతి:** రాష్ట్రంలోని విద్యార్థులకు మానసిక పరీక్షలు నిర్వహించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికా రులను ఆదేశించారు. ఆర్టీజీఎస్ సమీక్ష నిర్వహించిన చంద్ర బాబు.. ఈ సమావేశంలో రంపచోడవరానికి చెందిన శివాని అనే విద్యార్థిని ఆత్మహత్య ఘటనను ప్రస్తావించారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు సైకోమెట్రిక్ టెస్టులు చేయించాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ నేప థ్యంలో విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసు కునేందుకు నిపుణుల సేవలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పోల వరం జిల్లా రంపచోడవరంలో పదో తరగతి విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చర్చనీ యాంశమ వుతోంది. ఇటీవల జరిగిన మెగా పేరెంట్





టీచర్స్ మీటింగ్‌లో ఉత్సాహంగా ప్రసంగించి సీఎం చంద్రబాబు అభినందనలు అందుకున్న శివాని.. అనుకోని రీతిలో ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రంలో సంచలనం రేపింది. ఈ ఘటనపై సీఎం చంద్రబా బుతో పాటుగా పలువురు మంత్రులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని చంద్రబాబు అన్నారు. సచివాల యంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సోమవారం రోజున చంద్ర బాబు సమీ క్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమా వేశంలో శివాని మృతి అంశాన్ని ప్రస్తావించిన చంద్రబాబు.. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థుల మా నసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసు కోవాలని ఆదేశించారు. టీచర్లకు అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించినట్లు వివరించారు.

# కొందుర్గు ఎంపీడీఓ కార్యాలయంలో అక్రమాల కంపు..

- సమాచారం ఇచ్చేందుకు భయమెందుకు..
- ఒకరిపై ఒకరు నెట్టేస్తూ దాగుడుమూతలు..
- ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ

**కొందుర్గు జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) 2005 ప్రకారం కొందుర్గు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో నిధుల వినియోగానికి సంబంధించిన లెక్కలు అడిగితే అధికారులు నీళు నములుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రజా ధనాన్ని ఏ రీతిలో ఖర్చు చేశారో జవాబు చెప్పాల్సిన బాధ్యత కలిగిన అధికారులు సమాధానం దాటవేస్తూ తీవ్ర భయందోళనలకు గురవుతున్నారని ఎంఆర్పీఎస్ కొందుర్గు మండల అధ్యక్షుడు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. ?ప్రభుత్వ నిధుల వినియోగానికి సంబంధించిన ఐఎఫ్ఎంఐఎస్ ఖాతా వివరాలు, బిల్లులు, వోచర్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల లెక్కలు, జీరో ఖాతాల లావాదేవీలు మరియు సెపెక్ సర్వే చెల్లింపుల అధికారిక రికార్డుల కాపీలను ఆర్టీఐ ద్వారా కోరగా.. అధికారులు ఆ నిబంధనలన్నింటినీ గాలికి వదిలేశారు. అసలైన పత్రాలు, సీలు, సంతకాలు ఉన్న రికార్డులను ఇవ్వకుండా ఒక సాధారణ తెల్ల కాగితంపై తమకు తోచిన విధంగా టైప్ చేసిన వివరాలను చేతిలో పెట్టి కంటితుడుపు చర్యగా వ్యవహరించడం వెనుక ఏ పెద్ద కుట్ర ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు.



**- ఒకరిపై ఒకరు నెట్టేస్తూ దాగుడుమూతలు..**
కార్యాలయంలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో వేళ్లూనుకున్నాయో అధికారుల ప్రవర్తనే స్పష్టం చేస్తోంది. ఈ లెక్కల గురించిన సమాచారం కోసం ఎంపీడీఓను ప్రశ్నిస్తే.. సూపరింటెండెంట్ వద్దకు వెళ్లమని బాధ్యతారాహి త్యంగా చెప్పున్నారు. తీరా సూపరింటెండెంట్‌ను అడిగితే అసలు సంబంధం లేని, పొంతన లేని సమాధానాలు చెప్తూ కాలయాపన చేస్తున్నారు. ?అధికారుల ఈ పారిపోత వైఖరి చూస్తుంటే ప్రజా ధనం భారీగా పక్కదారి పట్టిందనే అనుమానాలు మండల ప్రజల్లో బలపడుతున్నాయి.

**- అధికారులారా.. ఈ ప్రశ్నలకు సమాధానం ఏది..**
గ్రామ పంచాయతీలకు వెంటనే చేరాల్సిన ఎలక్షన్ డిపాజిట్ నిధులు అసలు ఏమయ్యాయి. ?సెపెక్ సర్వే కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఎవరెవరికి, ఎంతెంత ముట్టజెప్పారు. క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు పనిచేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, ఎన్యూమరేటర్లకు పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించారా లేదా.. ప్రభుత్వం పంపిన ప్రతి పైసా ఏ ఖాతాలోకి వెళ్లింది. అందులో ఎంత ఖర్చు పెట్టారు? మిగిలిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి.

**- స్వతంత్ర విచారణ జరపాలి..**
ప్రజా ధనంలో ప్రతీ రూపాయికీ స్పష్టమైన లెక్క చెప్పాల్సిన నైతిక, చట్టబద్ధ బాధ్యత అధికారులపై ఉంది. రికార్డులు దాచిపెడితే అక్రమాలు దాగిపోవని హెచ్చరించారు. వెంటనే సంబంధిత ఉన్నతా ధికారులు జోక్యం చేసుకుని, ఆర్టీఐ చట్ట ప్రకారం కోరిన అన్ని అధికారిక పత్రాలను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొందుర్గ్ ఎంపీడీఓ కార్యాలయ లావాదేవీలపై తక్షణమే ఒక స్వతంత్ర కమిటీతో నిష్పాక్షిక విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని వాస్తవాలను బయటపెట్టాలని స్పష్టం చేశారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ..



**వికారాబాద్ కలెక్టర్ రేట్, జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటా చారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, లతో కలిసి ప్రజల నుండి ( 165) ప్రజా ఫిర్యాదు లను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట స్థాయి లో సి ఎం ప్రజావాణికి వచ్చిన ప్రజా వాణి ఫిర్యాదుల రిపోర్ట్ ను జిల్లా కు పంపించారని, జిల్లాకు సంబంధించి వచ్చిన దరకాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాల న్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదును మీ స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజా వాణిలో ఆరోగ్యం, వ్యవసాయం, గిరిజన సంక్షేమం ,గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతి,హౌసింగ్, పెన్షన్, విద్యుత్తు, విద్యా,శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, గురుకులాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయన్నారు.

# తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ప్రవేశాలకు ప్రకటన విడుదల

**పరిగి, జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి, ఇంటర్మీడి యట్ తరగతుల్లో చేరడానికి ప్రవేశ ప్రకటన విడుదలైంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పరిగి సార్వత్రిక విద్య ఇన్‌చార్జి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంఖ్య 2) హరిచందర్ తెలిపారు. ?అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ లేదా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. హెచ్చిన వివరాల కోసం సార్వత్రిక విద్యాపీఠం అధికారిక అంతర్జాల వేదిక తెలంగాణ ాఓపె



స్కూల్ .ఒఆర్జి ని సందర్శించాలని లేదా 9701407578 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

# కల్యాణ 'లక్ష్మీ'కి కక్కుర్తి..

## ఏసీబీ వలలో అవినీతి చేప..

- 6 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీపీఓ జగదీష్
- ఉన్నతాధికారుల పాత్రపై సందేహాలు..
- పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా రెవెన్యూ అక్రమాలు..
- ఏసీబీ దాడులు నిరంతరం జరగాల్సిందే..ప్రజలు

**దోమ, జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** కల్యాణ లక్ష్మికి కక్కుర్తి.. ఏసీబీ వలలో అవినీతి చేప దరఖాస్తు క్లియరెన్స్‌కు 6,000 లంచం డిమాండ్‌విసిగిపోయిన బాధితులు.. ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగింది. హఠాత్తుగా దాడులు నిర్వహించి లంచం తీసుకుంటున్న జీపీఓ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు, కలకలం సృష్టించిన ఈ ఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలంలో చోటు చేసుకుంది. మోత్కూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి తన కూతురు వివాహం తర్వాత కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకోగా ఫైల్ ముందుకు కదలాలంటే రూ.6,000 ఇచ్చుకోవాల్సిందేనని జీపీవో జగదీశ్ తేల్చిచెప్పాడు. ఎంత బ్రతిమాలినా వినకపోవడంతో అంత ఇవ్వలేము కొంత తక్కువ తీసుకోండని బాధితుడు చెప్పడంతో సరే లాస్ట్ 2000 వేల రూపాయలు ఇవ్వండి పని చేసిపెడుతా అని చెప్పడంతో సరే అని బాధితులు తెలిసిన వారితో ఏసీబీ అధికారులకు మందస్తూ సమాచారం ఇవ్వడంతో పక్కా ప్లాన్ ప్రకారం సోమవారం మోత్కుర్ గ్రామంలో జీపీఓ జగదీష్ రెండువేల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు హఠాత్తుగా దాడులు చేసి రెండే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం దోమ తహసిల్దార్ కార్యాలయానికి తరలించి విచారణ చేపడుతున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

**- ఉన్నతాధికారుల పాత్రపై సందేహాలు..**
ఈ వ్యవహారంలో జీపీవో ఒక్కడే సూత్రధారా? లేక పైఅధికారులకు కూడా లంచాల సొమ్ములో వాటాలు అందుతున్నాయా? అన్న సందేహాలు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. మండల స్థాయి కార్యాలయాల్లో ఉన్నతాధికారుల అండదండలు లేకుంటే ఇలా బహిరంగంగా లంచాలు వసూలు చేయడం సాధ్యమేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దోమ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి కొత్తేమీ కాదని, ప్రతి చిన్న పనికీ ప్రజల నుంచి డబ్బులు పిండుకోవడం అలవాటుగా మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**- పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా రెవెన్యూ అక్రమాలు..**
ఒక్క దోమ మండలమే కాకుండా, నియోజకవర్గంలోని పరిగి, కుల్కచర్ల, చౌడాపూర్, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ ఇదే తరహా లంచాల తతంగం యథేచ్ఛగా సాగుతోందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఆఫీసులో అడుగుపెట్టిన చిన్న కంప్యూటర్ ఆపరేటర్ మొదలుకొని, పైస్థాయి అధికారుల వరకు డబ్బులు చల్లిస్తేనే తప్ప ఏ ఒక్క పని కూడా ముందుకు కదలడం లేదు. ఉన్నవాడా, లేనివాడా అనే కనీస మానవత్వం కూడా లేకుండా నిరుపేదల రక్తాన్ని పిండుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఆన్‌లైన్ ఎంట్రీలు, పాస్ పుస్తకాల సవరణలు, కుల-ఆదాయ ధృవీకరణ పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల ఫైళ్లు కదలాలంటే ప్రతీ టేబుల్ వద్ద నజరానాలు చెల్లించుకోవాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు.

**- కంప్యూటర్ ఆపరేటర్ నుండి పై అధికారుల వరకు...**
దోమ, పరిగి, కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజలు తమ భూ సమస్యలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర రెవెన్యూ పనుల కోసం ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతోంది. ?కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లకు 'నజరానా' (లంచం) ముట్టజెప్తే తప్ప ఫైలు ఒక్క అడుగు కూడా ముందుకు కదలడం లేదని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపరేటర్ల చేతులు తడిపితే నిమిషాల్లో అయిపోయే పని.. రూపాయి ఇవ్వకపోతే వారాలు, నెలల తరబడి పెండింగ్‌లో పడేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన ఆపరేటర్లు, తమ పరిధి దాటి వసూళ్ల రాజారాంలుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సర్వీస్ చార్జీల పేరుతో, ఫైల్ ప్రాసెసింగ్ పేరుతో బాహాటంగానే దోపిడీకి పాల్పడుతున్నారు.



**- ఏసీబీ దాడులు నిరంతరం జరగాల్సిందే..**
శుక్రవారం దోమ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన కేవలం "హిమశైలం యొక్క కొన" (సగం నిజం) మాత్రమేనని, అసలు అక్రమాలు ఇంకా చాలా ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.
?కేవలం బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే కాకుండా, ఏసీబీ విజిలెన్స్ అధికారులు అప్పుడప్పుడు హఠాత్తుగా ఈ కార్యాలయాలపై దాడులు (ఆకస్మిక తనిఖీలు) నిర్వహిస్తేనే లంచగొండి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ దుర్మరణం

- విషాదంలోనూ కంటిపాపలను దానం చేసిన కుటుంబ సభ్యులు..



**మహ్మదాబాద్, జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** అమాయకపు నవ్వులు, పండగలాంటి క్షణాలను తన కెమెరాలో బంధించే ఓ యువ ఫొటోగ్రాఫర్ ఊహించని రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు వెళ్ళిపో యాడు. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్న కొడుకు కళ్లముందే దారుణంగా బలవ్వడంతో ఆ ఇంట తీరని శోకం అలముకుంది. అయితే, అంతటి గుండెకోతను మింగి కూడా ఆ కుటుంబ సభ్యులు చూపిన మహోన్నత మానవత్వం అందరినీ కంటతడి పెట్టించింది. తమ బిడ్డ ఇక లేడన్న చేదు నిజంతోనూ, అతడి కళ్లతో మరొకరు ఈ లోకాన్ని చూడాలంటూ నేత్రదానానికి ముందుకు వచ్చారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ గ్రామానికి చెందిన రాఘవేందర్ వృత్తిరీత్యా ఫొటో గ్రాఫర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. శనివారం రాత్రి మహబూబ్ నగర్ పట్టణంలో తన వృత్తి పరమైన పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో హన్వాడ మండలం పల్లెమోనిగూడ గ్రామ సమీపానికి చేరుకోగానే, ఎదురుగా అతివేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం రాఘవేందర్ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో రాఘవేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉన్న ట్టుండి ఇంటికి ఆసరాగా ఉన్న యువకుడు కన్నుమూయడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నా యి. సమాచారం అందుకున్న బంధువులు, గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. అయితే, ఈ మహా విషాద సమయంలోనూ రాఘవేందర్ కుటుంబ సభ్యులు అత్యంత దార్శనికతతో ఆలోచించారు. రాఘవేందర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, అతడి కంటిచూపు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో నేత్రదానం (కండ్ల దానం) చేసేందుకు అంగీకారం తెలిపారు. వెంటనే సంబంధిత ఐ బ్యాంక్ సిబ్బందికి సమాచారం అందించి నేత్ర సేకరణ ప్రక్రియను పూర్తి చేశారు. "తమ బిడ్డ ఇక తిరిగొచ్చే దారి లేకున్నా, అతడి కళ్లు మరో రూపంలో జీవించే ఉంటాయన్నది" వారి ఆశయం. చనిపోతూ కూడా మరొకరికి చూపునిచ్చిన రాఘవేందర్ కుటుంబాన్ని, వారి ఉదారతను స్థానికులు, అధికారులు కొనియాడారు. ఈ ఘటనతో మహ్మదాబాద్ గ్రామంలో తీవ్ర శోకసంద్రం నెలకొంది.

# ప్రజా విశ్వాసమే పోలీసింగ్ ప్రధాన లక్ష్యం ఐజీ

- సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై కఠిన చర్యలు
- బాధితులకు తక్షణ వైద్య సాయం అందించాలి..
- పరిగి పోలీస్ స్టేషన్ తనిఖీల్లో ఐజీ షహనవాజ్ ఖాసీం సూచన

**పరిగి, జూలై 28 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వార్షిక తనిఖీలలో భాగంగా మల్టీ జోన్‌ఐజీ షహనవాజ్ ఖాసీం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింతెండెంట్ స్నేహ మెహ్రా ఐజీకి బొకే అందించి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఐజీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తనిఖీలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, విధి నిర్వహణ తీరు, ప్రజల పట్ల వ్యవహరించే విధానం, కార్యాచరణ సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలు, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.
పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థ, నేరాల నియంత్రణలో వాటి వినియోగాన్ని పరిశీలించి పోలీసుల పనితీరును ప్రశంసించారు.పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, స్టేషన్ డైరీలు, వివిధ రిజిస్టర్లు, మాల్ఖానా నిర్వహణ, రిసెప్షన్, లాక్‌అప్, కంప్యూటర్ విభాగం, మహిళా సహాయ కేంద్రం, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, డిజిటల్ రికార్డుల నిర్వహణ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు నాణ్యతను పెంచాలని, పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, నాణ్యమైన సాక్ష్యాధారాల సేకర ణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఐజీ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి విధి నిర్వహణతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ అధికారి తనలోని సామర్థ్యాన్ని గుర్తించి నిరంతరం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. సరైన అలవాట్లు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, సేవా దృక్పథం ప్రతి పోలీస్‌కు అత్యంత అవసరమని పేర్కొన్నారు. సైబర్ నేరాలు ఉ డ్రగ్స్ నియంత్రణ: సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందిస్తూ గోల్డెన్ అవర్ సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ గ్రామస్థాయిలో సమన్వయాన్ని పెంపొందించాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కోడిగుడ్లలో అసలు ఏయే పోషకాలు ఉంటాయి.. వాటితో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



గుడ్లు అత్యంత పోషకవిలువలు కలిగిన ఆహారాల్లో ఒకటిగా గుర్తింపు పొందాయి. ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి భోజనం వరకు అనేక రకాల వంటకాల్లో వీటిని ఉపయోగిస్తారు. అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉండే గుడ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. రోజువారీ ఆహారంలో పరిమిత మోతాదులో గుడ్లను చేర్చడం వల్ల కండరాల ఆరోగ్యం నుంచి మెదడు పనితీరు వరకు అనేక ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుడ్లు అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం. ప్రోటీన్లు కండరాల నిర్మాణం, మరమ్మత్తు, రోగనిరోధక శక్తి పెంపు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్డులోని తెల్లసొనతోపాటు పచ్చసొనలో కూడా కండరాల అభివృద్ధికి తోడ్పడే పోషకాలు ఉంటాయి.సమృద్ధిగా విటమిన్ డి..ఎముకల ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ డి గుడ్లలో సమృద్ధిగా లభిస్తుంది.

# ఆర్థిక భరోసా కలిగిస్తూ ఔన్నత్యాన్ని చాటుకున్న ఉపాధ్యాయులు

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 27**
వెంకటాపూర్ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, ఒకరికొకరు అండగా నిలబడటం, మానవతా విలువలను పాటించడం కూడా ఉపాధ్యాయుల గొప్ప లక్షణం. ఇటీవల మరణించిన తమ సహ ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం అందించి, తోటి ఉపాధ్యాయులు తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. మండలంలో పనిచేసే ఉపాధ్యాయులు జయప్రద మరియు మహమ్మద్ ఇటీవల అనారోగ్య కారణం చేత మరణించగా వారిరువురి కుటుంబాలకు ఆర్థికపరమైన సహాయం అందించడం మానవత్వానికి నిదర్శనం. ఈ విషయాన్ని గుర్తించిన తోటి ఉపాధ్యాయులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. కొందరు తమ జీతం నుంచి సహాయం చేయగా, మరికొందరు సమిష్టిగా నిధులు సమకూర్చి సహకరించారు. ఈ సహాయం ఆర్థికంగా మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న సహ ఉపాధ్యాయుల కుటుంబాలకు ధైర్యాన్ని కూడా అందించి మేమంతా మీకు అండగా ఉన్నాం అనే భావనను కలిగించింది. ఉపాధ్యాయుల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర సహకారం, సోదరభావం ఈ సంఘటన ద్వారా స్పష్టమయ్యాయి. తమ సహచరుల కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన ఉపాధ్యాయులు నిజమైన మానవతావాదులు. వారి సేవాభావం



ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. సమాజంలో పరస్పర సహకారం, దాతృత్వం, మానవత్వం ఎంత ముఖ్యమో వారు తమ ఆచరణ ద్వారా తెలియజేశారు. ఆపదలో ఉన్న సహ ఉపాధ్యాయుల కుటుంబాల్లో ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు తమ స్ఫూర్తిని నింపి, మనుషుల మధ్య ప్రేమాభిమానాలను మరింత పెంచుతున్నారు. గతంలో అదే శాఖలో పనిచేసే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మరణించగా స్పందించిన ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని గర్ల్స్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జయప్రద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు అంతేగాక వెల్తుర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు మహమూద్ ఇటీవల మరణించగా ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులను కలిసి తమ వంతు సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తాళ్లపల్లి ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, సర్వర్ అహ్మద్, జనగాం బాబురావు, కోకిల శ్రీరంగం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి రాధిక, బి సురేష్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి లక్ష్మారెడ్డి, కే భాగ్యలక్ష్మి, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్స్ నల్ల రాజిరెడ్డి, సూత్రాల రవి, ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు టి ఓదెలు, ఆడిచర్ల రాజయ్య, బి కమలాకర్, లకావత్ శ్రీనివాస్, ఎస్ సతీష్, వి రాజేంద్రము, ఎన్ శ్యాం ప్రసాద్, ఎండీ లియాకత్ అలీ, పి రమేష్, చెన్నకేశవరావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రౌడీయిజాన్ని సహించేది లేదు ఎంపీ కొండ

**– మిట్ట పరమేశ్వర్ రెడ్డిపై దాడి హేయం..**
**– విలేకరుల సమావేశంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**వికారాబాద్ జూలై 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కాంగ్రెస్ నాయకుల వైఖరిపై చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికారాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ దేశ ప్రధానమంత్రి ఫోటోను ఊరేగించి, తగలబెడితే అది తప్పు కాదా అని ఎంపీ తీవ్రంగా ప్రశ్నించారు. అదే మా బీజేపీ నాయకులు కాంగ్రెస్ దిష్టిబొమ్మను తగలబెడితే తప్పని మాట్లాడటం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ నీతికి నిదర్శనమని మండిపడ్డారు. దేశ ప్రధాని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునేందుకు యత్నించిన బీజేపీ నాయకుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, సహ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో రౌడీయిజం చేస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు, దాడులకు బీజేపీ భయపడేదే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ గుండాగిరీని తగిన రీతిలో తిప్పికొడతామని హెచ్చరించారు.

**– కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు..**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శాంతిభద్రతలను గాలికి వదిలేసిందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, సొంత పార్టీ నాయకుల అరాచకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, వికారాబాద్‌లో ప్రధాని ఫోటోను అవమానించి, బీజేపీ నాయకుడిపై భౌతిక దాడికి పాల్పడిన కాంగ్రెస్ రౌడీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# అధికారులకే ధిక్కారమా..

## విద్యాశాఖ అధికారులంటే లెక్కే లేదా..

**– విద్యాశాఖ సీళ్లు తీసి తరగతుల కొనసాగింపు..**
**– అధికారులకు సవాలుగా మారిన శ్రీ చైతన్య వ్యవహార శైలి**
**– అనుమతులు లేకున్నా దర్జాగా పాఠశాల కొనసాగింపు**
**– పాఠశాలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**





**పరిగి, జూలై 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** విద్యాశాఖ అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ, అనుమతులు లేని తరగతులను యథేచ్ఛగా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తీరుపై భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పరిగి విభాగం కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వికారాబాద్ జిల్లా ?పరిగి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, తగిన అనుమతులు లేకుండానే 9వ, 10వ తరగతులను నడుపుతు న్నారని, వాటిని వెంటనే మూసివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పరిగి విభాగం కమిటీ డిమాండ్ చేశారు. ఈ మేరకు పరిగి మండల విద్యాశాఖ అధికారి అంజయ్యను కలిసి వినతిపత్రం సమర్పి ంచారు. అనంతరం ?ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి విద్యార్థికి రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కు. కానీ కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు దాన్ని వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం 9, 10 తరగతులు నడపడానికి ప్రభుత్వ అనువ ంతులు పొందిందో లేదో విద్యాశాఖ అధికారులు తక్షణమే తేల్చాలి. అనుమతులు లేని తరగతుల్లో చదవడం వల్ల మును ్ముందు విద్యార్థుల విద్యా సంవత్సరం, భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. పాఠశాల నిర్వహణకు అవసరమైన అనుమతి పత్రాలు, భవన భద్రత, అగ్నిమాపక భద్రత, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, విద్యా హక్కు చట్టం ప్రకారం కావలసిన మౌలిక వసతులు, రాష్ట్ర లేదా కేంద్ర విద్యా మండళ్ల గుర్తింపు పత్రాలు ఉన్నాయో లేదో అధికా రులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి పెద్ద మొత్తంలో రుసుములు (ఫీజులు) చెల్లిస్తుంటే, యాజ మాన్యాలు చట్టాలను ఉల్లంఘించడం దారుణం. అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు చేసి, అనుమతి లేని తరగతులను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

**– పాఠశాల పై చర్యలు తీసుకుంటాం విద్యాశాఖ అధికారి అంజయ్య**
ఎస్ఎఫ్ఐ నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించాం. ఇందులో పేర్కొన్న అంశాలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే ఏ విద్యా సంస్థనైనా ఉపేక్షించేది లేదని పరిగి మండల విద్యాశాఖ అధికారి అంజయ్య తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించి 9వ, 10వ తరగతుల నిర్వహణపై ప్రభుత్వం నుంచి వచ్చిన అనుమతి పత్రాలను, ఇతర భద్రతా ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సిందిగా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేస్తాం. త్వరితగతిన పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమగ్ర విచారణ చేపడతాం. విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లుగానీ, తగిన అనుమతులు లేవనిగానీ తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేని తరగతులను వెంటనే నిలిపివేసేలా చర్యలు చేపడతాం. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి భంగం కలగకుండా జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి విభాగం కమిటీ సభ్యులు కలీం, చరణ్, అనిల్, అరవింద్, ప్రేమ్, జెస్సు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:

**- నల్లగొండ షీ టీం ఎస్ఐ ఎండి గౌస్:**



**చిట్యాల, జులై 27 :**
విద్యార్థులకు చిన్నతనం నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నల్గొండ షీ టీం ఎస్ఐ ఎండి గౌస్ అన్నారు.నల్గొండ జిల్లా ?చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ షీ టీం ఎస్సై ఎం.డి. ఘౌస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఈవ్‌టీజింగ్ మరియు మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహాలు చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని చెప్పారు. మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు పిలుపునిచ్చారు. నల్గొండ జాగృతి కళాబృందం సభ్యులు పాటలు, నాటికల ద్వారా సైబర్ నేరాలు, బాలల రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.?మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి:మోదీ రాందేవ్



**చిట్యాల జులై 27**
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10,000 కోట్లను తక్షణమే విడుదల చేయాలని మరియు జీవో నెంబర్ 9 ఆర్ఆర్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో విద్యార్థులతో భారీ మహాధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ?ధర్నా సమయంలో విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కొందరు విద్యార్థులు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ?ఫీజు బకాయిలు పడటంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా రంగానికి తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ. 5 లక్షల 'విద్యార్థి భరోసా కార్డు'ను వెంటనే అమలు చేయాలని అన్నారు ?ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్, బీజేపీ నాయకులు పల్లపు దుర్గయ్య, బిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్ష విద్యార్థి,బీసీసంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 32వ డివిజన్లో పర్యటించిన మేయర్



**రామగుండం,జులై 27**
ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ఎన్ టి పి సి సంస్థపై ఉందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా సోమవారం 32 వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ తోట మమత కుమార్ తో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ టి పి సి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించుకొని వెళు తుంటే నాటి పాలకులు పట్టించుకొకపోవడంతో నిధుల్లేక కనీస మౌలిక వసతులు కూడా డివిజన్ లో కరువయ్యాయని,ఎంఎల్ఎ గా రాజ్ ఠాకూర్ ఎన్నికైన తరువాతనే ఎన్ టి పీ సి,సిఎస్ఆర్ నిధులు ప్రక్క దారి పట్టకుండా స్థానికంగా వెచ్చించడం జరుగుతుందని తెలిపారు.డివిజన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని వార్డు సందర్శనలో గమనించి నమోదు చేసుకోవడం జరిగిందని,త్వరలోనే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని చెత్త బయట వేయకుండా స్వచ్ఛ ఆటోకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్,టిపిఓ నవీన్,ఎఇ తేజస్విని,ఆర్ఐ ఖాజా,జూనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి,మెప్మా సిఓ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మాఫియా అరాచకాలు.. మత్తులో పోలీసులపైకి కారును నడిపిన యువకుడు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియాపై నిఘా పెట్టిన పోలీసులపై ఓ నిందితుడు కారుతో దూసుకెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. డ్రగ్స్ మత్తులో ఉన్నట్లు భావిస్తున్న యువకుడు తనను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై వాహనం ఎక్కించడంతో హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ఇన్‌స్పెక్టర్‌తో పాటు కానిస్టేబుల్‌కు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై పో లీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి నిం దితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అబిడ్స్ ప్రాంతంలో డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు జరుగుతున్నట్లు హెడ్ కాని స్టేబుల్ మహేందర్ యాదవ్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అబిడ్స్‌లో నిఘా ఏర్పాటు చేసింది. ఈ



క్రమంలోనే అబిడ్స్‌లోని పాయల్ ఫుట్‌వేర్ సమీపానికి బెలెనో కారులో వచ్చిన సైఫ్‌కు మరో వ్యక్తి అనుమానాస్పద ప్యాకెట్ అందజేశాడు. వెంటనే పోలీసులు ప్యాకెట్ ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, కారులో ఉన్న సైఫ్‌ను బయటకు రావాలని ఆదేశించారు. అయితే కారు ఆపుతున్నట్లు నటించిన సైఫ్ ఒక్కసారిగా రివర్స్‌లో వేగంగా నడిపి పోలీసులపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ కాలిపై నుంచి కారు వెళ్లడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. వైద్యుల పరీక్షల్లో అతడి కాలు విరిగినట్లు నిర్ధారణ కావడంతో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. నిందితుడిని అడ్డుకునే ప్రయత్నంలో ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కానిస్టేబుల్ వంశీధర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన తర్వాత పరారయ్యేందుకు ప్రయత్నించిన సైఫ్‌ను పోలీసులు వెంటాడి అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో కారుతో పాటు అదుపులోకి తీసుకున్నారు. హుస్సేనీ ఆలం ప్రాంతానికి చెందిన సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం సైఫ్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్, ప్యాకెట్‌లోని పదార్థం, ఘటనకు సంబంధించిన ఇతర కోణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు కొనసాగుతాయని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

# యశోద ఆస్పత్రికి కేసీఆర్.. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ

**హైదరాబాద్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబా ద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు



చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియా లజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

# బీమా అమలు చేయాలని బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ కార్మికుల ధర్నా

**తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సోమ వారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. యూనియన్ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ దారులకు 2024 ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు పెన్షనర్లకు రూ. 30లక్షల ప్రమాద బీమా. రూ. 10లక్షల సహజ మరణ బీమా కల్పించడంలో బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ యజమాన్యం సింగరేణి రిటైర్డ్ బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం, పది రోజుల్లోగా తమకు బీమా సౌకర్యం కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా కుటుంబాలతో సహా శాంతియుతంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసం రాజయ్య, తగరం రాజన్న, తోటపెల్లి ఎల్లయ్య, దేవరకొండ మౌగిలి, కే దుర్గా స్వామి, కే లక్ష్మి, ఎర్రయ్య, సీ రాయలింగు, ఎడ్ల గొంతయ్య, మాదారం, తాండూర్, తంగళ్ళపల్లి, కొత్తపల్లి, కొత్తగుడిసెలు వివిధ ప్రాంతాలకు సింగరేణి రిటైర్డు కార్మికులు పాల్గొన్నారు.



# హైడ్రా దారుణాలకు హైకోర్టు చెక్.. అధికారులపై చర్యలు తప్పవు

**హైదరాబాద్, జులై 27:** హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా చేసిన దారుణాలు అన్ని ఇన్ని కావన్నారు. 63 కోర్టు ధిక్కరణ కేసులు హైడ్రా కమిషనర్‌పై ఉండటంతో ప్రభుత్వ క్రూరత్వానికి ఇది అద్దం పడుతోందని మండిపడ్డారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశామన్నారని పేర్కొన్నారు. లోతుకుంట, బహదూర్ గూడ, అమీన్‌పూర్‌లో హైడ్రా చేసిన అరాచకాల చిట్టా చాలా పెద్దదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోని మున్సిపల్ శాఖకు సంబంధించినదే ఈ హైడ్రా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. హైకోర్టు తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంప దెబ్బ అని అభివర్ణించారు. సీఎం పదవిలో రేవంత్ రెడ్డి కొనసాగే నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. పేదలకో న్యాయం.. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికో న్యాయమా? అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. హైడ్రాను అడ్డం పెట్టుకుని రియల్ దందాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎ.వి. రంగనాథ్‌ను అరెస్టు చేయాల్సి ఉందని.. కానీ తెలంగాణ హైకోర్టు దయ చూపిందని అన్నారు. ఈ రోజు రంగనాథ్.. రేపు డీజీపీ, సీసీఎల్ఏ కోర్టు గుమ్మం ఎక్కాల్సి ఉంటుందని వివరించారు. అధికారులు కూడా రూల్ బుక్ ఫాలో కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పు చేసిన అధికారులపై బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలుంటాయని నేత ఆర్ ఎస్ ప్రవీణ్ హెచ్చరించారు.



# ట్రైనీ ఐపీఎస్ లైంగిక వేధింపుల కేసులో మరో ట్విస్ట్

**హైదరాబాద్:** నేషనల్ పోలీస్ అకాడమీలో తనపై వేధింపులకు పాల్పడ్డాడని మహిళా ట్రైనీ ఐపీఎస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఉదయ్? కృష్ణారెడ్డిపై ఈ నెల 18న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా నిందితుడు తెలిపిన రెండు చిరునామాల్లోనూ నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా, పోలీసులకు అతడి ఆచూకీ లభించలేదు. మొబైల్ కూడా స్విచ్చాఫ్ అని వస్తున్నట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. జూన్ 20వ తేదీన ఉదయం అపస్మారక స్థితిలో ఎస్సార్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుప్రతిలో చేరిన నిందితుడు ఉదయ్కృష్ణారెడ్డి ఆరోగ్యం కుదుటపడిన సంగతి తెలిసిందే. జూన్ 22న ఆయనను హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేశారు. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా : తనపై అత్తాపూర్ ఠాణాలో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి జూన 21న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఐపీఎస్?కు ఎంపికై శిక్షణకు ముస్సోరి వెళ్లినప్పటి నుంచి ఫిర్యాదుదారుతో ప్రేమలో ఉన్నానని, వివాహం చేసుకోవాలని అనుకున్నామని, ఈ దశలో ఆర్థికంగా కూడా చేయూతనిచ్చినట్లుగా ఉదయ్ కృష్ణారెడ్డి తన పిటిషన్‌లో తెలిపారు. కానీ ఫిర్యాదుదారు ఓ ఐఏఎస్ ఆఫీసర్‌ను పెళ్లి చేసుకున్నారన్నారు. తిరిగి ఆ అనుబంధాన్ని కొనసాగించాలని తనను కోరుతూ వచ్చారని పిటిషనర్? పేర్కొన్నారు. ఫిర్యాదుదారు మొదట అకాడమీ అధికారులకు, తర్వాత పోలీసు స్టేషన్?లో ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఈ రెండింటిలోనూ భిన్నమైన ఆరోపణలున్నాయని తన పిటిషన్‌లో వివరించారు. ఈ నేపథ్యంలో విచారణ లేకుండా నమోదు చేసిన కేసును కొట్టివే యాలని ఉదయ్ కృష్ణారెడ్డి కోరారు. గతంలో వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను నేటికి వాయిదా వేయడంతో విచారణ జరిగింది. అదనపు పీపీ జితేందర్? రావు వివరాలు సమర్పించడానికి సమయం కోరడంతో తదుపరి విచారణ మరోసారి ఎల్లుండికి వాయిదా వేసింది. అసలేం జరిగిందంటే : హైదరాబాద్‌లోని సర్దార్? వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఓ మహిళా ట్రైనీ ఐపీఎస్?పై లైంగిక వేధింపులు, బ్లాక్?మెయిలింగ్?కు పాల్పడ్డారనే ఆరోపణలపై ఉదయ్? కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్? స్టేషన్?లో కేసు నమోదైంది. ఈ కేసుతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఉదయ్ కృష్ణారెడ్డి అసభ్యకర మెసేజ్‌లు పంపాడని, తన ఫోన్ లాక్కొని పాస్‌వర్డ్ చెప్పాలని బెదిరించాడని పట్టుకుని దాడి చేశాడని, మెడకు కత్తిపెట్టి బెదిరించాడని తెలిపారు. శారీరకంగా వేధించి అసభ్యకరంగా ప్రవర్తించాడని, అనుమతి లేకుండా ప్రైవేట్ వీడియోలు తీశాడని, ఆ వీడియోలను తన భర్తకు పంపిస్తానని బ్లాక్‌మెయిల్ చేశాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నాటకం, సానుభూతి కోసమే ఇలా : మరోవైపు తనపై వచ్చిన ఫిర్యాదులు, ప్రచారాలు అవాస్తవమంటూ ఉదయ్ కృష్ణారెడ్డి ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. చట్టంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, న్యాయం గెలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం మోతీనగర్‌లోని బంధువు ఇంటికి వచ్చిన ఉదయ్ కృష్ణారెడ్డి ఉదయం మద్యం తాగి అపస్మారక స్థితిలో వెళ్లాడు. కానీ ఆత్మహత్యప్రయత్నం చేసి, ఆసుపత్రి పాలైనట్లు ప్రచారం జరిగింది. అయితే ఇదంతా నాటకమని, సానుభూతి కోసమే ఇలా చేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఉదయ్?, ఈ నెల 22న హాస్పిటల్? నుంచి డిశ్చార్జి అయ్యారు. తాజాగా అతడి ఆచూకీ లభించడం లేదంటూ పోలీసులు చెప్పడం గమనార్హం. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ ఎల్లుండికి వాయిదా పడింది. వివరాలు సమర్పించడానికి అదనపు పీపీ జితేందర్ రావు సమయం కోరారు.



# అభివృద్ధి ముసుగులో అధికార దుర్వినియోగం

**కోదాడ, జూలై 27 :** కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి ముసుగులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దంపతులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కమీషన్ల పేరిట కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే కోదాడ పట్టణంలోఅండర్ డ్రైనేజీ పనుల్లో కమీషన్ల కోసం కే ఎల్ ఎస్ ఆర్ పేరుతో బ్లాక్ లిస్టులో ఉన్న ఓ కాంట్రాక్టర్‌కు కట్టబెట్టిన విషయాన్ని ఆయన ఆధారాలతో బహిర్గతపరిచారు. సదరు కాంట్రాక్టర్ ది చీకటి చరిత్ర అని, ఆయనపై ఇప్పటికీ కోర్టులో కేసులు ఉన్నాయని , డ్రైనేజీ పనులను ఆయనకు కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు నిగ్గు తేల్చాలన్నారు. వాస్తవ టెండర్ లో రూ.182 కోట్లు కోట్ చేస్తే ప్రకటనలో మాత్రం రూ.258కోట్లుగా ఉండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తేడాగా ఉన్న రూ.72 కోట్ల మతలబెంటో నిగ్గు తేల్చాలని, బ్లాక్ లిస్ట్ లో ఉన్న కాంట్రాక్టర్ కు టెండర్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైనేజీ తాము వ్యతిరేకం కాదని, నాసిరకం పైపులతో నిర్మాణం చేస్తే పారిశుధ్య లోపంతో అస్తవ్యస్తమై పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతారనేదే తమ ఆవేదన అన్నారు.



# గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. మొక్కలు నాటిన జెన్‌జీలు



**హైదరాబాద్ :** నీట్ పేపర్ లీకేజీలో కేంద్ర ప్రభుత్వం మీద వ్యతిరే కంగా ధర్నా చేసి విజయం పొందిన జెన్‌జీలు సింధు రెడ్డి, అస్మా, ప్రత్యూష హైదరాబాద్ లోని వెంగళ్‌రావు పార్క్‌లో మొక్కలు నాటి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎల్‌నినో ప్రభావం తగ్గి వర్షాలు కురియాలన్నా స్వచ్ఛమైన గాలి లభించాలన్నా విరివిగా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. యువకులు తలుచుకుంటే చెయ్యలేనిది ఏమీ లేదు అన్నారు. జెన్‌జీలు అందరు ఒక్కో మొక్క నాటిన దేశంలో పచ్చదనం పెరుగుతుందన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, కయ్య వెంకటేష్, కిరణ్ రాథోడ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు.. ఆ పోస్టులో కొనసాగనున్న కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్:** తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు నియమితులయ్యారు. గత రెండు దశాబ్దాలుగా సంస్థను ముందుండి నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా మాత్రమే కొనసాగనున్నారు. ఈ నేపథ్యంలో సంస్థ కొత్త అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవికి బాధ్యతలను అప్పగిస్తూ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన కవిత.. సంస్థ ప్రయాణంలో ఇది ఒక సరికొత్త అధ్యాయమని పేర్కొంది. భవిష్యత్తులో తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామనే దృఢ విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే జాగృతి ప్రధాన ధ్యేయమని కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న తరుణంలో తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలనే సత్సంకల్పంతో 2006లో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బలమైన సాంస్కృతిక రూపాన్ని అందించడంలో జాగృతి అగ్రగామిగా నిలిచిందని, మన ప్రాంత ప్రత్యేకతలను దేశవ్యాప్తంగా చాటిచెప్పేందుకు నిరంతరం శ్రమించిందని వెల్లడించారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని, కొత్త నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతమవుతుందనే పూర్తి ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. తెలంగాణ పల్లెలకే పరిమితమైన అపురూపమైన బతుకమ్మ పండుగను నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో జాగృతి చేసిన కృషి చరిత్రాత్మకమని కవిత పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల ద్వారా మహిళలను పెద్ద ఎత్తున సంఘటితం చేసి, తెలంగాణ ఉద్యమంలో వారిని క్రియాశీల భాగస్వామ్యులను చేసిన ఘనత ఈ సంస్థకే దక్కుతుందని కొనియాడారు. కేవలం రాజకీయ, ఉద్యమ వేదికగానే కాకుండా అనేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తమ సంస్థ నిరంతరం కృషి చేసిందని వివరించారు. రాబోయే రోజుల్లోనూ ప్రజా సంక్షేమం, సాంస్కృతిక పరిరక్షణే లక్ష్యంగా జాగృతి తన ప్రయాణాన్ని మరింత వేగవంతం చేయనుందని చెప్పారు. కాగా, కవిత తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ వ్యతిరేక కలపాలకు పాల్పడుతుందని ఆమెను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ఆమె కొన్నాళ్లు జాగృతి ద్వారానే పొలిటికల్‌గా యాక్టివ్ ఆయ్యారు. అనంతరం తెలంగాణ రక్షణ సేన (–) పేరుతో కొత్త పార్టీని స్థాపించి ప్రజలతో మమేకమవుతున్నారు. –



# చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరు



**అమరావతి, జులై 27:** సీఎం చంద్రబాబు రంప చోడవరం పర్యటనలో తన ప్రసంగంతో ఆకట్టుకున్న పదో తరగతి విద్యార్థిని ఎం. శివాని చనిపోవడం చాలా విషాదం కలిగించిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి శివాని మృతిపై సోమవారం రాజధాని అమరావతిలో ఆమె స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో వేదికపై ఉత్సాహంగా మాట్లాడిన శివానీ ఇక లేదంటే నమ్మలేక పోతున్నానని అన్నారు. ఎంతో భవిష్యత్ ఊహించుకుని.. కలలుకన్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలిచడం బాధాకరమని పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు బలం కావాలి.. కానీ బలహీనత కాకూడదని వ్యాఖ్యానించారు. కారణాలు ఏమైనా తన కలలు నిజం కాకుండానే విద్యార్థిని తనువు చాలించిందని చెప్పారు. ఈ విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. జీవితంలో సమస్యలు, కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలని విద్యార్థులు, యువతకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోనుకా వొద్దని విద్యార్థులను కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరంటూ విద్యార్థులను ప్రశ్నించారు. బతికి ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. అల్లూరి మన్యం జిల్లాలో రంపచోడవరంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శివాని 10వ తరగతి చదువుతోంది. జులై 24వ తేదీన రంపచోడవరంలో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శివాని.. తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకుంది.

# మహిళా ఐపీఎస్‌పై వేధింపుల కేసు - అజ్ఞాతంలోకి నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి



**అమరావతి, జులై 27:** తోటి మహిళా ఐపీఎస్ అధికారిణిని వేధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లాడు. జాతీయ పోలీసు అకాడమీలో తనను వేధించాడంటూ బాధిత మహిళా అధికారిణి ఇచ్చిన ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు ఉదయ్ ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో లేకుండా పోయారు. ఆ రెండు అడ్రస్‌లలో ఆచూకీ గల్లంతు : బాధిత అధికారిణి ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు బాధ్యతలను ఉన్నతాధికారులు మహిళా భద్రతా విభాగానికి (ఉమెన్ సేఫ్టీ వింగ్) అప్పగించారు. విచారణలో భాగంగా నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు వెళ్లారు. నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించిన రెండు చిరునామాలకు వెళ్లిన పోలీసులకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆ రెండు చోట్లా అతడి ఆచూకీ లభించలేదు. అతడి మొబైల్ ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తోందని పోలీసులు తాజాగా వెల్లడించారు. అమానుష వేధింపులు : తోటి అధికారితో ఉదయ్ ప్రవర్తించిన తీరుపై బాధితురాలు ఫిర్యాదులో పలు ఆరోపణలు చేశారు. ఈ ఏడాది జూన్ 23వ తేదీ నుంచి ఉదయ్ తనను వేధించడం మొదలుపెట్టాడని ఆమె పేర్కొన్నారు. పదే పదే అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతూ మానసిక క్షోభకు గురిచేశాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా, వేరే వారితో తనకు వివాహేతర సంబంధం ఉందంటూ తప్పుడు ప్రచారం చేశాడని వాపోయారు. తన చేతిలో నుంచి బలవంతంగా మొబైల్ ఫోన్ లాక్కున్నాడని చెప్పారు. అందులోని వ్యక్తిగత మెసేజ్‌లు చూసి ఇబ్బందులకు గురిచేశాడని వివరించారు. తన వ్యక్తిగత వీడియోలను రహస్యంగా తీశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వీడియోలను తన భర్తకు పంపి, బ్లాక్‌మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించారు. లేఖలో కీలక విషయాలు : ఈ కేసు వ్యవహారంలో ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి గతంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతడు ఆత్మహత్యాయత్నం చేయడం, అంతకుముందు ఓ లేఖ రాశారు. ఆ లేఖలో ట్రైనీ మహిళా ఐపీఎస్‌తో తనకు ఉన్న సంబంధం గురించి ఉదయ్ ప్రస్తావించాడు. ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్‌మేట్‌తో తాను ఏడాదిగా సన్నిహితంగా ఉన్నట్లు అందులో పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని లేఖలో స్పష్టం చేశాడు. కేసు కొట్టివేయాలంటూ కోర్టుకు : తనపై అత్తాపూర్ పోలీసులు పలు సెక్షన్ల కింద నమోదు చేసిన కేసును రద్దు (క్వాష్) చేయాలంటూ ఉదయ్ కృష్ణారెడ్డి ఇటీవల కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ, మరోవైపు పోలీసుల దర్యాప్తు సమాంతరంగా కొనసాగుతున్న తరుణంలోనే అతడు పరారీ కావడం గమనార్హం. ప్రస్తుతం మొబైల్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలో ఉన్న ఉదయ్ కృష్ణారెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేడుకగా శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం



**ఇంద్రకీలాద్రి:** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ ఆల యంలో శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. అమ్మ వారి అలంకరణ కోసం దుర్గమ్మను ఇంటి ఆడపడుచుగా భావించి భక్తులు పండించిన మొదటి పంటను సమర్పించారని ఆలయ ఈవో పేర్కొన్నారు. అమ్మవారికి అలంకరించిన కాయగూరలతో కదంబ ప్రసాదం తయారు చేసి ఈ మూడు రోజులు భక్తులకు అందజే యనున్నారు. 32 టన్నుల కూరగాయలు : పాడిపంటలు వృద్ధి చెంది, సకాలంలో వర్షాలు కురవాలని, లోకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ ఉత్సవాలను వరుసగా 19వ ఏటా నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, మార్కెట్‌లో కూరగాయల కొరత ఉన్నప్పటికీ దుర్గమ్మపై భక్తుల విశ్వాసం ముందు అవేవీ అడ్డంకి కాలేదు. దేవస్థానం ప్రత్యేక బృందాలు స్వయంగా రైతులు, వ్యాపారుల వద్దకు వెళ్లి సేకరించిన విరాళాలతో ఏకంగా 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలను ఇంద్రకీలాద్రికి చేర్చారు. దీనికి తోడు విజయవాడ కేదారేశ్వంపేట హోల్‌సేల్ పండ్ల మార్కెట్ నుంచి మరో 4 టన్నుల పండ్లు అందించేందుకు వ్యాపారులు ముందుకు వచ్చారు. అమ్మవారి అలంకరణతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని పచ్చదనంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుత న్నారు. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశారు. శాకంబరీ ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు అమ్మవారి దర్శన వేళల్లో ఎలాంటి మార్పులూ ఉండవని, సాధారణ రోజుల్లాగే యథావిధిగా దర్శనాలు కొనసాగుతా యని ఆలయ ఈవో వి.కె.శీనా నాయక్ స్పష్టం చేశారు. బోనాలు సమర్పించిన తెలంగాణ మహిళలు : జులై 15 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా జులై 27, 28, 29 తేదీల్లో దుర్గమ్మ దేవాల యంలో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆషాఢ మాసం సందర్భంగా తెలంగాణ నుంచి బోనాలు సమర్పించడానికి ఇంద్రకీ లాద్రికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. దీంతో జులై 26వ తేదీ నుంచి ఇంద్రకీలాద్రిపై ప్రోటోకాల్ దర్శనాలు నిలిపివేశారు. హైదరా బాద్ నుంచి బెజవాడ కనకదుర్గమ్మకు బంగారు బోనాన్ని సమర్పించారు. ఈ ఆనవాయితీ దాదాపు 17 ఏళ్లుగా కొనసాగుతోంది. భాగ్య నగర్ మహంకాళి బోనాల కమిటీ ఆధ్వర్యంలో బోనాన్ని సమర్పించారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఆదివారం రోజు అమ్మవారికి ప్రతి ఏటా బోనాన్ని సమర్పిస్తారు. సుమారు 2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలుచోట్ల శాకంబరీ అమ్మవారి ఉత్సవాలు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలో జమ్మి చెట్టు కనకదుర్గమ్మ కు శాకంబరీగా వివిధ రకాల కూరలతో అలంకారం చేశారు. అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల కూరగాయలు పండ్లు డ్రై ఫ్రూట్స్ తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రామానికి చెందిన భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

# లిక్కర్ స్కాం కేసు.. చెవిరెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జులై 27:** సుప్రీంకోర్టులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చుక్క ఎదురైంది. ఏపీ లిక్కర్ స్కాంలో నిందితుడు దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. సోమవారం ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌లో పలు సందేహాలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏమైనా సందేహాలుంటే సరైన సమయంలో తమ అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించవచ్చని ఆ వైసీపీ నేతకు ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ను అప్రూవర్‌గా మార్చి.. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నారంటూ ఆ పిటిషన్‌లో వైసీపీ నేత చెవిరెడ్డి ఆరోపించారు. దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు ఇచ్చిన ముందస్తు బెయిల్ కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పి) దాఖలు చేసిన విషయం విదితమే. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొడ్డా వెంకట సత్యప్రసాద్‌లను అప్రూవర్‌లుగా మార్చి.. తద్వారా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ని ఇరికించేందుకు కూటమి ప్రభుత్వంతోపాటు ఈ కేసు విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) కుట్ర పన్నుతున్నాయని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఏపీలో 'మీ మార్ట్స్'.. ఎన్‌సీసీఎఫ్‌తో పౌరసరఫరాల శాఖ కీలక ఎంవోయూ



**అమరావతి, జులై 27:** ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వ నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌తో ఏపీ పౌర సరఫరాల శాఖ కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుం ది. ఢిల్లీలో పౌర సరఫరాల కమిషనర్ కన్నబాబు ఐఏఎస్, ఎన్‌సీసీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అనీస్ జోసెఫ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,000 'మీ మార్ట్స్' ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఈ సేవలను ప్రారంభించనున్నారు. రేషన్ దుకాణాల ద్వారానే 'మీ మార్ట్స్' సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మార్ట్స్‌లో 70 రకాల నాణ్యమైన వినియోగ వస్తువులు పోటీ ధరలకు విక్రయించనున్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరల్లో అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,000 'మీ మార్ట్స్' ఏర్పాటు ద్వారా వినియోగదారులకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

# మాతృభాషతోనే సృజనాత్మకత - ఏటా రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహోత్సవాలు:



**అమరావతి, జులై 27:** తెలుగు భాషా, సాంస్కృతిక వైభవాన్ని నలు దిశలా చాటేలా ఇక నుంచి ఏటా రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహోత్సవాలు నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల వద్ద రెండ్రోజుల పాటు ఘనంగా నిర్వహించిన తెలుగు మహోత్సవాల ముగింపు వేడుకలకు మంత్రి హాజరయ్యారు. తెలుగు భాషా పరిరక్షణ, సాంస్కృతిక వైభవ పునరుద్ధరణే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేశ్ చెప్పారు. మాతృభాషలోనే ప్రాథమిక విద్య, విద్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ధికి దోహదమని తెలిపారు. పత్రికారంగానికి వన్నె తెచ్చిన 'ఈనాడు' సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేశారని కొనియాడారు. తమిళుల తరహాలో తెలుగు భాషా పరిణామక్రమంపై సమగ్ర డాక్యుమెంటేషన్ రూపొందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు భాష, సంస్కృతికి స్వర్ణయుగం అని గుర్తుచేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అధిగమిస్తూ ప్రాథమిక విద్యలో తెలుగు తప్పనిసరి చేశామన్నారు. తోలుబొమ్మలాట, హరికథ, పద్య నాటకం వంటి ప్రాచీన కళారూపాలను కాపాడుకుందమని పిలుపునిచ్చారు. "నేను శాసనమండలి సభ్యుడిగా ఉన్నప్పుడు తెలుగును 'ప్రాచీన భాష'గా గుర్తించాలనే ప్రతిపాదన వచ్చిన సందర్భంలో, అప్పటి సభ్యులలో చాలా మంది విద్యావంతులు లేదా ఉపాధ్యాయ వృత్తి నేపథ్యం ఉన్నవారే అయినప్పటికీ ఒక సవాలు ఎదురైంది. తెలుగు ఒక ప్రాచీన భాష అని నిరూపించడానికి అవసరమైన మేము తగిన రికార్డులను సమర్పించలేక పోయాము. దీనికి భిన్నంగా, తమిళులు వారి వద్ద ఆధారాలు సిద్ధం చేశారు. ఆ భాష పరిణామక్రమం, దాని స్థాయి పెరుగుదలకు సంబంధించిన వివరమైన రికార్డులు వారి వద్ద ఉండటం వల్ల, వారికి త్వరగా 'ప్రాచీన భాష' గుర్తింపు లభించింది. మన భాషకు కూడా చివరికి ఆ గుర్తింపు లభించినప్పటికీ, మన భాషకు సంబంధించి కూడా అటువంటి ఆధారాలను సేకరించి భద్రపరచుకోవాల్సిన అవసరం ఇంకా ఉంది" – కందుల దుర్గేశ్, మంత్రి. త్వరలోనే నంది నాటకోత్సవాలు: నాటక రంగానికి పూర్వవై భవం తెచ్చేలా త్వరలోనే 'నంది నాటకోత్సవాలు' నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఆగస్టు 4న విజయవాడలో నిర్వహించే మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పురస్కరించుకుని ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, తెలుగు భాషా పురస్కారాలు అందిస్తామన్నారు.

# నన్ను చంపాలని చాలాసార్లు ప్రయత్నించారు



**అమరావతి, జులై 27:** అదనపు కట్నం కోసం వేధించడంతో పాటు తనను అడ్డు తొలగించుకునేందుకు వైఎస్సార్సీపీ నేత, మాజీమంత్రి జోగి రమేశ్ కుటుంబం అనేకసార్లు యత్నించిందని కోడలు మేఘన ఆరోపించారు. స్వయంగా మామ జోగి రమేశ్? తలపై దిండు పెట్టి బలంగా నొక్కిపెట్టారని, భర్త రాజీవ్ మెడకు చున్నీ బిగించి చంపేందుకు ప్రయత్నించారని ఫిర్యాదులో వివరించారు. బలవంతంగా బంధించి, కనీసం భోజనం కూడా పెట్టలేదన్నారు. వేధింపుల గురించి కన్న తల్లిదండ్రులకు చెబితే శవమే కనిపించేలా చేస్తామని బెదిరింపులకూ దిగారని ఫిర్యాదులో వాపోయారు. వైఎస్సార్సీపీ నేత, మాజీమంత్రి జోగి రమేశ్ కుటుంబంపై పెట్టిన కేసులో కోడలు మేఘన సంచలన ఆరోపణలు చేశారు. 2025 మే 28న సూర్యాపేటలో తమ వివాహం జరిగిన తర్వాత భర్త జోగి రాజీవ్ ఏ రోజూ తనను సరిగ్గా చూసుకోలేదన్నారు. శారీరకంగా, మానసికంగా వేధించారని, అత్తమామలు అతనికే వత్తాసు పలికారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో జోగి రమేశ్ కోడలు మేఘన ఆరోపించారు. పెళ్లి సమయంలో ఇచ్చినవి చాల్లేదంటూ మరో రూ.5 కోట్లు కట్నం, ఫార్చ్యూనర్ కారు, అత్త, ఆడపడుచులకు వజ్రాల హారాలు చేయించి తీసుకురావాలని వేధించారని వాపోయారు. మెడకు చున్నీ బిగించి : తన ఆస్తులను రాజీవ్ పేరిట బదిలీ చేయాలని ఒత్తిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరోజు ఇంటి టెర్రస్ పైనుంచి మామ జోగి రమేశ్?, ఆయన సోదరుడు రాము, స్వామి అనే మరో వ్యక్తి కలిసి తనను తోసేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోరోజు అంతా కలిసి తన మెడకు చున్నీ బిగించి, ముఖంపై తలగడ పెట్టి చంపాలని ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయం తల్లిదండ్రులకు చెబితే వారికి తన శవమే కనిపించేలా చేస్తామని బెదిరించారంటూ నిర్ఘాంతపోయే విషయాలు వెల్లడించారు. పెళ్లిసమయం నుంచే అత్తింటివారి వేధింపులు ఆరంభమయాయ్యాని మేఘన తన ఫిర్యాదులో తెలిపారు. పెళ్లికి వచ్చిన అతిథులకు తిరుగు కానుకలుగా వెండి వస్తువులు ఇవ్వాలన్నారని వెల్లడించారు. తన తల్లిదండ్రులు రూ.5 కోట్లతో పెళ్లి చేశారని, 1.5 కిలోల బంగారం, 10 కిలోల వెండి, ఆడపడుచుకు రూ.9 లక్షల కట్నంతో పాటు అనేక కానుకలు ఇచ్చినట్లు వివరించారు. అయినా చాల్లేదని, అప్పట్నుంచి వేధిస్తూనే ఉన్నారన్నారు. ఆ విషయం దాచిపెట్టారు : తన భర్తకు శారీరక సమస్య ఉందని తెలిసిందని, అది దాచిపెట్టి మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కృష్ణా జలాల్లో వాటాపై సుప్రీంకోర్టులో విచారణ.. కర్ణాటక విజ్ఞప్తిని తిరస్కరించిన ధర్మాసనం



**న్యూఢిల్లీ, జులై 27:** కృష్ణా జలాల్లో వాటాకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై(సోమవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేసును పరిశీలించింది. సుదీర్ఘ విచారణ చేయాల్సి ఉన్నందున.. ఈ కేసును ప్రత్యేక బెంచ్ ముందు విచారణకు నివేదిస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది. ఈలోగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కృష్ణా నదీ జలాల వాటాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పైనే ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## అందంగా లేదని చాలా ట్రోల్ చేశారు.. ఆమె 90' కుర్రాళ్ల ఆరాధ్య దేవత.



చాలా మంది బాలీవుడ్ నటీమణులు తమ అందం, నటన కారణంగా సోషల్ మీడియాలోనూ, పరిశ్రమలోనూ ఎప్పుడూ వార్తల్లో ఉంటారు. కానీ 90వ దశకానికి చెందిన ఈ హీరోయిన్ తన రూపం, డ్రెస్సింగ్, హెయిర్స్, ఫ్యాషన్ సెన్స్ కారణంగా ఆమె ఎన్నో విమర్శలను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ నటి మరెవరో కాదు బాలీవుడ్ నటి కరిష్మా కపూర్. ఆమె కేవలం 16 ఏళ్ల వయసులోనే 'ప్రేమ్ ఖైదీ' చిత్రంతో నటనారంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో ఆమె లుక్స్ చూసి విమర్శలు వచ్చాయి. కానీ వచ్చిన మొదటి అవకాశంతోనే తన ప్రతిభను నిరూపించుకుంది. ఫస్ట్ మూవీతోనే సక్సెస్ అయిన ఈ అమ్మడు.. ఆ తర్వాత హిందీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో స్టార్ డమ్ సంపాదించుకుంది. తక్కువ సమయంలోనే అగ్ర కథానాయికగా ఎదిగింది. ముఖ్యంగా సీనియర్ నటుడు గోవిందాతో ఆమె జోడిని అడియన్స్ ఎక్కువగా ఇష్టపడ్డారు.కరిష్మాకు చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి ఉండేది. ఆసక్తికరంగా, ఆమె ఐదవ తరగతి వరకు మాత్రమే చదివినప్పటికీ, తన నటన ,ఫ్యాషన్ బలంతో చాలా కాలం పాటు బాలీవుడ్‌ను ఏలింది. 'దిల్ తో పాగల్ హై' చిత్రంలో తన శక్తివంతమైన పాత్రకు గాను ఆమె ఉత్తమ సహాయ నటి అవార్డును కూడా గెలుచుకుంది. మీడియా నివేదికల ప్రకారం, కరిష్మా కపూర్ నేడు సుమారు రూ. 120 కోట్ల నికర ఆస్తిని కలిగి ఉన్నారు . ఆమె ఇప్పటికీ 90వ దశకంలోని అత్యంత ప్రజాదరణ పొందిన, విజయవంతమైన నటీమణులలో ఒకరిగా పరిగణించబడుతున్నారు. 1990లలో బాలీవుడ్ చిత్రసీమను ఏలిన ఈ హీరోయిన్.. తన అద్భుతమైన నటన, డ్యాన్స్, గ్లామరస్ లుక్స్‌తో అప్పట్లో ఫుల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. : 'రాజా హిందుస్తానీ' (1996), 'దిల్ తో పాగల్ హై' (1997), 'ఫిజా' (2000), 'జుబేదా' (2001) వంటి చిత్రాలు ఆమె నటనకు మైలురాళ్లుగా నిలిచాయి. కరిష్మా కపూర్ ముందు అభిషేక్ బచ్చన్‌తో నిశ్చితార్థం చేసుకున్నారు, కానీ కొన్ని కారణాల వల్ల అది రద్దయింది. ఆ తర్వాత 2003లో సంజయ్ కపూర్ అనే వ్యాపారవేత్తను వివాహం చేసుకున్నారు.

## డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఇంట తీవ్ర విషాదం




టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయమై ఇతడి కూతురు పవిత్ర సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. శనివారం (జులై 25) నానమ్మ చనిపోయిన విషయాన్నిఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసిన ఆమె.. ' 'ఇ?ప్పుడు నన్నెవరు చిన్నతల్లి అని పిలుస్తారు? ప్రేమగా నన్నెవరు ముద్దుపెట్టుకుంటారు? నీతో మరోరోజు గడిపే అవకాశమొస్తే బాగుండు. నీ 96వ పుట్టినరోజున ఇచ్చినట్లు పెద్ద హగ్ ఇస్తా. ఐ మిస్ యూ నానమ్మ' అని పూరీ జగన్నాథ్ కూతురు ఇన్ స్టా స్టోరీ పెట్టింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పూరీ కుటుంబానికి సంఘీభావం తెలుపుతున్నారు.పూరీకి సమీప బంధువు.. కాగా ఈమె పూరీకి సమీప బంధువు. పూరీతో పాటు ఆయన కుటుంబ సభ్యులందరితోనూ మంచి అనుబంధం ఉంది. మరీ ముఖ్యంగా కూతురు పవిత్రను ఎంతో ప్రేమగా చూసుకుంది. ఈ నేపథ్యంలోనే ఆమె మరణం పట్ల పవిత్ర బాగా ఎమోషనల్ అయ్యింది. తనతో అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది.ఇక సినిమాల విషయానికి వస్తే.. ఒకప్పుటు టాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు పూరీ జగన్నాథ్. ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, బద్రి, అమ్మానాన్న ఓ తమిళ అమ్మాయి, శివమణి, పోకిరి, చిరుత, దేశముదురు, నేనింతే, బుజ్జిగాడు, బిజినెస్ మెన్, గోలీమార్, టెంపర్ వంటి సూపర్ హిట్ సినిమాలను ప్రేక్షకులకు అందించారు పూరి. అయితే గత కొన్నేళ్లుగా వరుస ఫెయిల్యూర్స్ తో సతమతమవుతున్నాడీ డ్యాషింగ్ డైరెక్టర్. ముఖ్యంగా టెంపర్ తర్వాత పూరీకి సరైన హిట్ పడడం లేదు. ఇస్మార్ట్ శంకర్ మాత్రమే కాస్త యావరేజ్ గా నిలిచింది. జ్యోతిలక్ష్మీ, ఇజం, పైసా వసూల్, రోగ్, మెహబూబా, లైగర్, ఇస్మార్ట్ శంకర్ 2.. ఇలా ఒకదాని మించి మరొకటి ఫ్లాపులొచ్చాయి.ప్రస్తుతం విజయ్ సేతుపతితో 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు పూరి జగన్నాత్. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయినప్పటికీ ఇప్పటివరకు రిలీజ్ డేట్ ప్రకటించలేదు. విజయ్ సేతుపతితో పాటు టబు, విజయ్

## కళ్యాణ్, పవన్ సాయి గురించి ట్రోల్స్

ముద్ద మందారం సీరియల్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది తనూజ పుట్టస్వామి. ఆ తర్వాత చాలా కాలం పాటు సీరియల్స్ కు దూరంగా ఉన్న తనూజ.. ఇటీవల బిగ్ బాస్ సీజన్ 9లో పాల్గొన్న సంగతితెలిసిందే. ఈ షో ద్వారా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఒకానొక సమయంలో విన్నర్ అవుతుందని అంతా అనుకున్నారు. చివరి నిమిషంలో రన్నర్ అయ్యింది. ఇక బిగ్ బాస్ అనంతరం టీవీలో పలు షోలలో



సందడి చేస్తుంది తనూజ. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా తన గురించి నెట్టింట వస్తున్న ట్రోల్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది తనూజ.తనూజపై కొందరు వ్యక్తులు కుట్రలు చేస్తొన్నారని.. పవన్ సాయిని దూరం పెట్టారని.. కళ్యాణ్ పడాల వచ్చాకా పవన్ గురించి పట్టించుకోవడం లేదని.. తనూజ చాలా మారిపోయిందంటూ ఇష్టమొచ్చినట్లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తనూజ స్పందిస్తూ.. తన గురించి వస్తున్న ట్రోల్స్ పై గట్టిగానే ఆన్సర్ ఇచ్చింది. పనీ పాట లేనివాళ్లు మాత్రమే ఇలా రియాక్ట్ అవుతారని అన్నారు. బిగ్ బాస్ షో అయిపోయి ఏడు నెలలు అయ్యిందని.. ఇంకా ఆ షో గురించి అందులోని విషయాల గురించే ఎందుకు మాట్లాడుకుంటున్నారని అన్నారు.అవే కామెంట్స్ చేస్తున్నారని.. దయజేసి వాటిని వదిలేయాలని తెలిపింది. షోలో ఫైటింగ్ ఉంటుందని.. షో అయిపోయాక అలా ఉండలేమని అన్నారు. మేము బాగానే ఉన్నాం... మాకు లేని బాధ మీకెందుకో అర్థం కావడం లేదు అని ప్రశ్నించింది. తన గురించి చేస్తున్న కుట్రలు ఏంటో చెప్పాలని.. ఆ కుట్రలంటూ చేసే కామెంట్లను ఆపాలని.. ఖాళీగా ఉంటే ఆశ్రమానికి వెళ్లి మెడిటేషన్ చేసుకోవాలని..మైండ్ సరిగ్గా లేకపోతే ఆసుపత్రికి వెళ్లాలని సూచించింది. తన గురించి వచ్చే ట్రోల్స్, నెగిటివ్ కామెంట్స్ తనకు పంపొద్దని.. వాటిని చూస్తే తాను డిస్ట్రబ్ అవుతానని అన్నారు. ళ్యాణ్, నేను బాగానే ఉన్నామని, ఇప్పటికీ మంచి ఫ్రెండ్స్ అని, మా ఇంట్లో అతను తెలుసు, మా మధ్య మంచి రిలేషన్ ఉందని చెప్పింది. ప్రతిసారి ఎంఎం, పీఎస్ అంటున్నారు. కానీ బిగ్ బాస్ వెళ్లేందుకు వాళ్లే సపోర్ట్ చేశారని చెప్పుకొచ్చింది.

## ఆ సినిమాలో చాలా ఓవర్ యాక్టింగ్ చేశా.. అక్కినేని అఖిల్ ఆసక్తికర వ్యాఖ్యలు..



ఎట్టకేలకు కెరీర్ లో ఫస్ట్ సక్సెస్ అందుకున్నారు అక్కినేని అఖిల్. ఇటీవల మంచి హైప్ మధ్య విడుదలైన లెనిన్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా వసూళ్ల సునామీ సృష్టిస్తుంది. ఈనెల 10న విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వస్తుండగా.. అఖిల్ నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన పదకొండేళ్ల తర్వాత అఖిల్ అందుకున్న ఫస్ట్ హిట్ ఇది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన లైఫ్, కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే తన గత చిత్రం ఏజెంట్ రిజల్ట్ పై రియాక్ట్ అయ్యారు.. ఈ సినిమా గురించి చెబుతూ తన యాక్టింగ్ పై అఖిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి."ఏజెంట్ సినిమా డిజాస్టర్ తర్వాత మళ్లీ ఆ సినిమాను తాను చూశానని.. స్క్రీన్ పై నన్ను చూసుకుంటే చాలా అసహ్యమేసింది. దాదాపు ప్రతి సీన్ లో నేను ఓవరాక్టింగ్ చేశాను. ఆ విషయం నాకే స్పష్టంగా అర్థమైంది. అలాగే రిలీజ్ కు ముందు ఫస్ట్ కాపీ చూసుకున్నప్పుడే ఏదో తేడా కొట్టిందని గ్రహించాను. అదే విషయాన్ని నా చుట్టూ ఉండేవాళ్లకు చెప్పాను. ఒకనిర్మాత ఒక ప్రాజెక్ట్ కోసం కోట్ల రూపాయాలు బడ్జెట్ పెట్టినప్పుడు ఒక హీరో వీలైనంత వరకు రికవరీ చేయాలి. అందుకే సినిమాకు చేయాలని భావించి ప్రమోట్" చేశాను అని అన్నారు.క ఏజెంట్ సినిమాకు బౌండ్ స్క్రిప్ట్ లేకుండా దర్శకుడు సినిమా తీశారనే వచ్చిన విమర్శలపై స్పందించారు. ఇక పై తాను ఏ సినిమా బౌండ్ స్క్రిప్ట్ లేకుండా చేయనని అన్నారు. 2023లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఏజెంట్ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా కోసం అఖిల్ మేకోవర్ పూర్తిగా మార్చేశారు. కానీ ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేకపోయింది.

## కొరియన్ కనకరాజు' సెకండ్ సింగిల్ 'రాసా గుమ్మాడి' వచ్చేసింది.



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరికొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు'తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రానున్న ఈ హారర్-కామెడీ సినిమాని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'రాసా గుమ్మాడి' వచ్చేసింది. ఈ పాటను ఆదివారం నాడు అనంతపురంలో అభిమానుల సమక్షంలో విడుదల చేశారు. ఎస్. థమన్ స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ ఫోక్ సాంగ్ అదిరిపోయింది. నల్గొండ గద్దర్ గాత్రం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఇక ఈ పాటలో వరుణ్ తేజ్ మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా కనిపించారు. ఆయన మాసీ స్టెప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా కనిపిస్తున్నాయి. దక్ష నగార్కర్ గ్లామరస్ ప్రెజెన్స్, వరుణ్ తేజ్‌తో ఆమె కెమిస్ట్రీ ఈ లిరికల్ వీడియోలో హైలెట్‌గా నిలుస్తోంది. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో..మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మాట్లాడుతూ .. "కొరియన్ కనకరాజు' చిత్రీకరణ అనంతపూర్‌లోనే జరిగింది. అందుకే ఈ పాటను ఇక్కడే రిలీజ్ చేయాలని అనుకున్నాం. అభిమానుల సమక్షంలో ఇలా పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మీ అందరికీ ఈ పాట నచ్చిందని ఆశిస్తున్నాను. పెదనాన్న గారిని దృష్టిలో పెట్టుకుని డ్యాన్స్ చేశాను. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. ఇక్కడ స్టేజ్ మీద డ్యాన్స్ వేయాలని ఉంది. కానీ కాలికి గాయం ఇంకా తగ్గలేదు. మీ అందరి ఆశీర్వాదం నాకు కావాలి. ఆగస్ట్ 7న సినిమా రాబోతోంది. అందరినీ ఎంటర్టైన్ చేసేలా ఉంటుందని భావిస్తున్నాను. షూటింగ్ టైంలో మాకు సపోర్ట్ చేసిన భవానీ గారికి, వరుణ్ గారికి థాంక్స్. కాలి గాయం వల్ల చాలా రోజులు బయటకు రాలేదు. ఇప్పుడు ఇలా మీ అందరినీ చూస్తుండటం ఆనందంగా ఉంది. ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

మేర్లపాక గాంధీ మాట్లాడుతూ .. "కొరియన్ కనకరాజు'లో మాస్‌కి నచ్చే ఎలిమెంట్స్ అన్నీ ఉన్నాయి. ఈ పాటను అనంతపూర్‌లో రిలీజ్ చేయాలని వరుణ్ గారు చెప్పారు. ఇక్కడి బ్యాక్ డ్రాప్‌తోనే ఈ మూవీని చేస్తున్నాం. డబ్బింగ్ అద్భుతంగా జరుగుతోంది. వరుణ్ గారు డ్యాన్స్ అందరికీ నచ్చే

## జయకృష్ణ మొదటి సినిమా కోసం ఎగ్జైటింగ్‌గా ఉన్నాం



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడు, దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. ఆర్ఎక్స్ 100, మంగళవారం సినిమాలతో ట్యాలెంటెడ్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మరో హీరో వస్తున్నాడు. దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ మరో మూడు రోజుల్లో వెండితెరపై కనిపించనున్నాడు. అతను హీరోగా నటించిన మొదటి సినిమా శ్రీనివాస మంగాపురం జులై 30న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి డిఫరెంట్ సినిమాలు తీసిన అజయ్ భూపతి జయకృష్ణ డెబ్యూ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ రవీనాటాండన్ కూతరు రషా తడానీ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. తిరుపతి పుణ్యక్షేత్రం బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ ప్రేమకథా చిత్రం ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకుంది. ఈ నెల 30న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో జయకృష్ణతో పాటు శ్రీనివాస మంగాపురం చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ ఒక వీడియోను రిలీజ్ చేవారు. తన అన్నయ్య రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని డెబ్యూ చేస్తున్న 'శ్రీనివాస మంగాపురం' సినిమా గురించి మహేష్ బాబు స్పందించారు. జయకృష్ణ డెబ్యూ గురించి తమ కుటుంబం అంతా ఎగ్జైటింగ్‌గా ఉన్నామని.. కచ్చితంగా ఈ సినిమాతో జయకృష్ణ, రషా హిట్ అందుకుంటారని నమ్మకంగా తెలిపారు మహేష్. తన 'రాజకుమారుడు' విడుదలైన జూలై 30నే 'శ్రీనివాస మంగాపురం' విడుదలవుతుందని.. ఇది కచ్చితంగా అశ్వినీదత్ ప్లాన్ చేసుంటారని చెప్పారు సూపర్ స్టార్. మరి జయకృష్ణ గురించి మహేష్ ఇంకేం మాట్లాడారో ఈ వీడియోలో చూద్దాం రండి.